www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 16 మే 2025

5

తూర్పుగోదావరి



క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న ప్రజలు ఆయా నివాసాలను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలని తహశీల్దార్ కె.అజయ్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీలోపు క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే వారు సమీప సచివాలయంలో విద్యుత్ బిల్లు, ఇంటి పన్ను రశీదు, రేషన్, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు అందించి నిర్ణీత రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇటుకల కలిగిన రేకు షెడ్డు, ఆర్‌సిసి భవనం నిర్మించుకుని జీవిస్తున్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఖాళీ స్థలాలు, ఖాళీ స్థలంలో గుడిసె వేసుకున్న వారు అర్హులు కాదని ఆయన తెలిపారు.

సర్కారు బడులపై రేషనలైజేషన్ కత్తి

- సర్దుబాటు పేరుతో పోస్టులు గల్లంతు
- అయోమయంలో ఉపాధ్యాయులు
- తెలుగు మీడియంకు మంగళం?
- జిఒ 19,20, 21లపై సర్వత్రా నిరసన



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సర్కారు బడులపై కూటమి ప్రభుత్వం కత్తికట్టింది. ప్రభుత్వ విద్యా సంస్థలను రాను రాను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా విధానపరమైన నిర్ణయాలను తీసుకుంది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 117ను ఉపాధ్యాయ సంఘాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం వ్యతిరేకించిన విషయం విదితమే. తాజా కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒలు అదే కోవలోకి చెందినవి. జిఒ 117ను రద్దు చేస్తామని ఎన్నికల ముందు కూటమి నాయకులు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రత్యామ్నాయంగా జిఒ 19, 20,21 విడుదల చేశారు. ఈ జిఒల ప్రకారం పాఠశాలల ముఖచిత్రం పూర్తిగా తారుమారు కానుంది. పేదలకు విద్య పూర్తిగా దూరం కానుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వం చేసిన 6 రకాల పాఠశాలల స్థానంలో 9 రకాల పాఠశాలలు అందుబాటులోకి రానున్నాయి. తాజా చర్యలతో పోస్టులను మిగిల్చి సర్దుబాటు చేసేందుకు సర్వత్రా సిద్ధమైంది. ఫలితంగా కొత్తగా పోస్టులు వస్తాయని ఆశించిన నిరుద్యోగుల ఆశలపై నీళ్లుచల్లింది.

విద్యార్థుల సంఖ్య సాకుతో పోస్టుల కోత

అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 1-10 వరకు ఒక స్కూల్ అసిస్టెంట్ , 11 నుంచి 30 వరకు ఇద్దరు, 31 నుంచి 140 విద్యార్థులుంటే నలుగురు, 141 నుంచి 175 మందికి ఐదుగురు స్కూల్ అసిస్టెంట్లను నియమిస్తారు. మోడల్ ప్రైమరీ స్కూల్ (పిపి-1, పిపి-2 1-5వ తరగతి వరకు) 59 మంది దాటితే ముగ్గురు, హెచ్‌ఎం లేదా స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జిటి ఉపాధ్యాయులను కేటాయించారు. 150 మంది విద్యార్థులకు నలుగురిని నియమిస్తారు. బేసిక్ ప్రైమరీ స్కూల్స్ (పిపి-1, పిపి-2 1-5 తరగతుల్లో) 20 మందికి ఒక ఎస్‌జిటి, 60 మందికి ఇద్దరు ఎస్‌జిటిలను నియమిస్తారు. ఫౌండేషన్ స్కూల్ (పిపి-1, పిపి-2, 1-2వ తరగతి) 1 నుంచి 30 మంది విద్యార్థులకు ఒక ఎస్‌జిటి, 31-60 మందికి ఇద్దరు ఎస్‌జిటిలను నియమిస్తారు.

నూతన విధానంతో యుపి స్కూల్స్ బేసిక్ ప్రైమరీ స్కూల్స్‌గానూ, మోడల్ ప్రైమరీ స్కూల్స్‌గానూ, మరి కొన్ని ఉన్నతపాఠశాలలుగాను మార్పుచేయనున్నారు. ఈ జాబితాను త్వరలోనే అధికారికంగా విడుదలచేసే అవకాశం ఉంది. యుపి స్కూల్స్‌తో పాటు మరికొన్ని ప్రాథమికోన్నత పాఠశాలలను మూడు కిలోమీటర్ల పరిధిలోని హైస్కూల్స్‌లో విలీనం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారుగా 767 మిగులు ఉపాధ్యాయులున్నారని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో సెకండరీ పోస్టుల భర్తీ కలగానే మిగలనుంది. అదే విధంగా 371 మంది ఉపాధ్యాయులను వివిధ పాఠశాలల్లో హెచ్‌ఎం పోస్టులకు, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో సర్దుబాటు చేశారు. 31 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను సెకండరీ గ్రేడ్ టీచర్లుగా సర్దుబాటు చేయనున్నారు. హెచ్‌ఒడి పూల్‌లో ఉన్న 355 మంది ఉపాధ్యాయులను సైతం వివిధ పాఠశాలలకు సర్దుబాటు చేస్తారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పేదలకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తోందని మండిపడుతున్నారు.

ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానంలో భాగంగానే గత ప్రభుత్వం జిఒ 117ని తీసుకొచ్చింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా కేంద్రానికి అనుగుణంగానే 117కు ప్రత్యామ్నాయం అంటూ మూడు జిఒలను తెచ్చింది. జిఒ 117 రద్దు అంటూనే మరో పక్క కొన్ని పాఠశాలల్లో 1 నుంచి 10 తరగతులను ఏర్పాటు చేశారు. దీని వల్ల జిఒ 117 రద్దు చేసినా ఒరిగేదేమీ లేదు. ప్రాథమిక పాఠశాలల భవిష్యత్తు దృష్ట్యా 1 నుంచి 5 తరగతులను ఒకే పాఠశాలలో నిర్వహించాలి. ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు తల్లిదండ్రులు మొదటి నుంచి ఇదే కోరుతున్నారు. కాని కూటమి సర్కారు ఆవేమీ లెక్కచేయకుండా కేంద్రంలో బిజెపి విధానాలనే కొనసాగిస్తుంది.

1:20 ప్రకారం టీచర్లను నియమించాలి

ఇంగ్లీషు మీడియంతో పాటు తెలుగు మీడియాన్ని సమాంతరంగా కొనసాగించి అదనంగా పోస్టులను కేటాయించాలి. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 1:20 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలనే ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదు. స్కూల్ అసిస్టెంట్లను మోడల్ ప్రైమరీ స్కూళ్లకు హెడ్ మాస్టర్‌గా నియమిస్తామనడం సరికాదు. అధిక సంఖ్యలో ఉండే ఎస్‌జిటి ఉపాధ్యాయులకైనా మాన్యువల్ విధానంలో కౌన్సిలింగ్ నిర్వహించాలి. 1 నుంచి 5 తరగతులను ఒకే పాఠశాలలో నిర్వహించాలి.

- ఎ.షరీఫ్, జిల్లా కార్యదర్శి, యుటిఎఫ్

ప్రాథమిక పాఠశాలలను కొనసాగించాలి

విద్యావ్యవస్థలో రోజుకో విధానాన్ని తీసుకొస్తున్నారు. ప్రాథమిక విద్య కనుమరుగవుతోంది. గతంలో మాదిరిగా 1 నుంచి 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలను నిర్వహించాలి. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను కేటాయించాలి. పాఠశాలల విషయంలో గత ప్రభుత్వానికి, ఇప్పటి కూటమి ప్రభుత్వానికి తేడా ఏమీ కనిపించట్లేదు. ఎన్నికల ముందు ఎప్పటిలానే బడులు కొనసాగిస్తామని చెప్పారు. ఇప్పుడు 9 రకాల స్కూళ్లు అంటున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.

- ఎస్‌జానీవిక్టర్,విద్యార్థి తండ్రి, ధవళేశ్వరం



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్

జల్‌జీవన్ పనులు ఎప్పటికి చేస్తారు : అరుణ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జల జీవన్ మిషన్ పథకంలో జిల్లాలోని వివిధ మండలాల్లో చేపట్టిన పనులు ఎప్పటికి పూర్తి చేస్తారని సిపిఎం ప్రశ్నించింది. గ్రామాల్లో తాగు నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు తాగు నీటిని అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 300 గ్రామ పంచాయితీలలో 968 నీటి పథకాలు, 2,112 చేతి పంపులు ఉన్నాయని తెలిపారు. వీటిలో మరమ్మతులకు గురైన కొన్ని చేతి పంపులు, ఓవర్ హెడ్ ట్యాంకులకు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వాటిని జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులో చేర్చినా ఇప్పటికీ పనులు పూర్తి కాలేదని అన్నారు. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకంలో రూ.666 కోట్లతో 1,167 పనులు మంజూరు చేసినా వాటిని పూర్తి చేయలేదని, చేసిన వాటికి బిల్లులను చెల్లించడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తి అవుతున్న జల్ జీవన్ మిషన్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ పథకంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య విభాగం (ఆర్‌డబ్ల్యుఎస్) పర్యవేక్షణలో మొత్తం రూ.288 కోట్లతో 731 పనులను చేపట్టగా ఇప్పటి వరకూ 466 పనులు పూర్తి అయ్యాయని, వీటికి సంబంధించి రూ.20 కోట్లు, ప్రస్తుతం జరుగుతున్న పనులకు రూ.25 కోట్లు మొత్తం రూ.45 కోట్ల బిల్లులు బకాయిలు చెల్లించాల్సివుందన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించి వేసవిలో ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే తాగు నీటి కోసం సిపిఎం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.పవన్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బివిఎన్.పూర్ణిమరాజు పాల్గొన్నారు.

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం బ్రోచర్‌ను విసి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ ఆవిష్కరించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఎఐసిటిఇ) ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ (ఎటిఎఎల్) నుంచి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించడానికి అనుమతి లభించిందన్నారు. జూలై 14వ తేదీ నుంచి 19 వరకు జరిగే క్వాంటం టెక్నాలజీస్ ఆపర్చునిటీస్ అండ్ త్రెట్స్ అనే అంశంపై ఆఫ్‌లైన్ పద్ధతిలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాలలో 2025-26 నుంచి మైనర్ డిగ్రీ వర్తింపజేసి అనుసరిస్తున్న వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా డాక్టర్ వి పెర్సిస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ గా డాక్టర్ కీర్తి మరిట వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, కోఆర్డినేటర్ డాక్టర్ వి. పెర్సిస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి మరిట, విశ్వవిద్యాల అధికారులు, ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



యంత్ర పరికరాలను పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి

ప్రజాశక్తి - కోరుకొండ

రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సరికొత్త విధానాలతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ యాంత్రికరణ పథకంలో పలువురు రైతులకు రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ, కూటమి పార్టీల నాయకులు నీరుకొండ వీరన్నచౌదరిలతో కలిసి యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసిన సర్ ఆర్థర్ కాటన్ జన్మదినం పురస్కరించుకుని రైతులకు వ్యవసాయ పరికరాలను అందజేయడం సంతోషకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక పంటకి సాగునీరు అందేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు చివరి ఎకరా వరకు సాగు నీరు అందిస్తున్నట్లు చెప్పారు. గత వైసిపి పాలనలో ఖరీఫ్ పంట ధాన్యం అమ్మితే రబీ పంట వచ్చినా రైతులకు నగదు వచ్చేది కాదని, తమ ప్రభుత్వంలో ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చాగల్లులో రోడ్డెక్కిన రైతులు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో రబీ సాగులో పండిన ప్రతీ గింజను కొనుగోలు చేయాలని ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆందోళనకు దిగారు. గురువారం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో పంగిడి-నిడదవోలు రోడ్డుపై తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బైఠాయించారు. రైతుల ఆందోళనకు సిఐటియు మద్దతుగా నిలిచింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందరబాబు మాట్లాడుతూ చాగల్లు మండలం నుంచి 6000 మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేయాలని లక్ష్యంగా అధికారులు నిర్ణయించారని అన్నారు. ఈ క్రాప్ ప్రకారం 1121 పిఆర్‌పి రకంతో పాటు మిగిలిన ధాన్యంలో ప్రతి గింజను రైతుల నుంచి ప్రభుత్వమే తక్షణం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రాఫ్ట్ ప్రకారం మిల్లులకు తోలిన ధాన్యానికి చెల్లించాల్సిన నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయాలని కోరారు.



ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ రోడ్డుపై బైఠాయించిన రైతులు

రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, తమ ధాన్యాన్ని మిల్లులకు తోలి 20 రోజులు దాటుతున్న ప్రభుత్వం డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. రబీ ధాన్యం కొనుగోలు లక్ష్యం పెంచి రైతులు, కౌలు రైతులు వద్దనున్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రబీ ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తయిందని, కొనుగోళ్లు నిలిపివేయడం వలన రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మిల్లర్లు, ప్రయివేట్ వ్యాపారులు ధాన్యం కొనే పరిస్థితి లేదని, కొనుగోలు లక్ష్యం నిర్దేశించి ఆ మేరకే కొనుగోలు చేయడం వలన రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కావడం లేదని అన్నారు. సుమారు 45 నిమిషాల పాటు రైతులు రోడ్డుపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో తహశీల్దార్, ఎస్ఐ, వ్యవసాయ శాఖ ఎడి సంఘటనా ప్రాంతానికి చేరుకుని రైతులతో చర్చించారు. రైతు పండించిన ధాన్యంను పూర్తి స్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొంత సమయం కావాలని కోరారు. దీంతో రైతులు తాత్కాలికంగా ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో చాగల్లు, మార్కొండపాడు, బ్రాహ్మణగూడెం, ఉనిగట్ల తదితర గ్రామాల రైతులు, రైతు సంఘం నాయకులు కంకటాల విశ్వేశ్వరరావు, గద్దె రాయుడు, సిఐటియు నాయకులు కెకె.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

కాటన్ సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - యంత్రాంగం

కడియం మండలంలో పలుచోట్ల సర్ ఆర్థర్ కాటన్ జయంతి వేడుకలు జరిగాయి. కడియపులంకలోని సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకలు అధ్యక్షులు రత్నం అయ్యప్ప ఆధ్వర్యంలో జరిగాయి. ఈ వేడుకలో మంత్రి కందుల దుర్గేష్, టిడిపి యువ నాయకుడు గోరంట్ల రవికిరణ్ పాల్గొని కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కడియంలో వైసిపి నాయకుడు గిరిజాల బాబు, దుళ్లలో ఆదర్శ రైతు సత్తి భాస్కరరెడ్డి ఆధ్యర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు..**రాజమహేంద్రవరం** కాటన్ జయంతి వేడుకలు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాటన్ విగ్రహానికి కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ఎస్.రాహుల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటిండెంట్లు ఎం.రాజకుమార్, కె.రత్నంరాజు, జైలు వైద్యాధికారి సుబ్బరాజు, జైల్లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న చిలుకూరి శ్రీనివాసరావు, జైలర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం రూరల్** సర్ ఆర్థర్ కాటన్ 222 పుట్టినరోజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ధవళేశ్వరంలో ఇరిగేషన్ కార్యాలయాల వద్ద ఉన్న కాటన్ విగ్రహానికి డిసిసిబి మాజీ ఛైర్మన్ ఆకుల.వీర్రాజు కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి జిల్లాలు ఇంత సస్యశ్యామలంగా ఉన్నాయంటే కాటన్ మహానుభావుడే కారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం.బాలరాజు, మోర్త.పవన్, గరగా శ్రీను, గునిపె అశోక్, పందిర్ల భాను, ముత్యాల పోసకుమార్, ముద్దాల అను, కోట. అబ్బులు, చింతపల్లి. ప్రసాద్ పాల్గొన్నారు.



కడియంలో నివాళులర్పిస్తున్న మంత్రి కందుల

క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు కృషి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

వేసవి కాలంలో విజ్ఞానంతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు క్రీడా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో క్రీడా శిక్షకులకు క్రీడా కిట్లును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడా సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో 50 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా క్రీడల్లో ప్రతిభను మెరుగు పరుచుకోవాలన్నారు. శిక్షకులకు రూ.5 వేలు విలువ చేసే క్రీడా సామగ్రి, గౌరవ వేతనం రూ.1500, ఇతర ఖర్చుల కోసం రూ.500 అందజేయడం జరుగుతుందన్నారు. క్రీడల్లో మెలుకువలు, భద్రత, ఇతర సదుపాయాలు కల్పించేలా శిబిరాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 15 క్రీడా అంశాలలో మొత్తం 50 క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా సాధికారిత అధికారి డిఎంఎం.శేషగిరి తెలిపారు. క్రీడల నిర్వహణ కోసం అథ్లెటిక్స్ 2, బాల్ బ్యాట్మెంటన్ 2, బాస్కెట్ బాల్ 8, బాక్సింగ్ 4, చెస్ 1, క్రికెట్ 3, ఫుట్‌బాల్ 5, హ్యాండ్ బాల్ 2, జూడో 3, కరాటే 3, కబడ్డీ 3, థైక్వాండో 3, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 1, యోగ 4 కిట్‌లు అందచేశామన్నారు.



శిక్షకులకు క్రీడా కిట్లు అందజేస్తున్న జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు


ఎస్‌సి కమిషన్ ఛైర్మన్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి - కొవ్వూరు

రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్‌గా నియమితులై తొలిసారిగా కొవ్వూరు వచ్చిన కెఎస్.జవహర్‌కు ఐ.పంగిడి వద్ద కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గురువారం ఆయన నియోజకవర్గానికి వచ్చిన నేపథ్యంలో టిడిపి నాయకులు బురుగుపల్లి వీరరాఘవులు, వేగి చిన్నా, నామా సురేంద్ర, ఆతుకూరి రాంబాబు, కోప్పక పోసి, మెరిపో వీర్రాజు, ఇతర నాయకులు ఐ.పంగిడి సెంటర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా జవహర్‌కు గజమాలతో స్వాగతం పలికారు. పంగిడి నుంచి కొవ్వూరు వరకూ భారీ ర్యాలీగా ఆయనను తోడ్కొని వచ్చారు. మార్గ మధ్యలో ఆయన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



జవహర్‌కు స్వాగతం పలుకుతున్న టిడిపి శ్రేణులు



ముగిసిన జెవివి శిక్షణా శిబరం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో టౌన్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభ జెవివి అధ్యక్షులు కే.భీమయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జెవివి ప్రధాన కార్యదర్శి ఎన్.రవిబాబు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, కొత్త విషయాలు, నైపుణ్యాలు నేర్చుకోవడానికి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడానికి ఈ శిక్షణ శిబిరం దోహదం చేసిందని అన్నారు. శిక్షణ శిబిరంలో ఆనంద గణితం, సైన్స్ ప్రయోగాలు చేయడం, స్పోకెన్ ఇంగ్లీష్, కథలు చెప్పడం, దేశభక్తి గీతాలు పాడడం, నృత్యాలు చేయడం, చెస్‌లలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అధ్యక్షులు కె.భీమయ్య మాట్లాడుతూ విద్యార్థులు వేసవి విరామ సమయాన్ని పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. గౌరవ అధ్యక్షులు ఎం.మల్లికార్జునరావు మాట్లాడుతూ శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థుల ఆసక్తిని అభినందించారు. నిర్వహించిన పోటీలలో విద్యార్థులు అందరూ పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జన విజ్ఞాన వేదిక నిర్వహించే వివిధ పోటీలు, త్వరలో నిర్వహించబోతున్న చెకుముకి సైన్స్ పోటీలలో విద్యార్థులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. జెవివి సీనియర్ నాయకులు సిహెచ్.శ్రీరాములు సైన్స్ మ్యాజిక్‌తో విద్యార్థులను అలరించారు. తదనంతరం వివిధ అంశాల్లో నిర్వహించబడిన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు చెక్క. తాతారావు, తదితరులు పాల్గొన్నారు.



వేసవి శిక్షణా తరగతుల ముగింపు సభలో సర్టిఫికెట్స్‌తో విద్యార్థులు



కాలువలో కూలిన చెట్టును తొలగించాలి

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని కాకరపర్రు బ్యాంకు కెనాల్ లాకు సమీపంలో చింత చెట్టు కాలువలోకి ఒరిగిపోయింది. ప్రస్తుతం కాలువకు నీటి సరఫరాను నిలిపివేశారు. ఈ దశలోనే కూలిన చెట్టును తొలగించడానికి అవకాశం ఉంది. అయితే ఇరిగేషన్ అధికారులు కాలువలోకి ఒరిగిపోయిన చెట్టును తొలగించే ప్రయత్నాలు చేపట్టడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూన్ మొదటి వారంలో కాలువకు నీరు విడుదల చేశారు. అప్పటికీ ఆ చెట్టును తొలగించకపోతే నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారే పరిస్థితి నెలకుంది. ఇకనైనా అధికారులు స్పందించి కాలువలోకి ఒరిగిపోయిన చెట్టును తొలగించాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

ఘనంగా 'పెందుర్తి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కోరుకొండ

మాజీ ఎంఎల్‌ఎ, సిఎం చంద్రబాబు పర్యటనల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ జన్మదిన వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెందుర్తి వెంకటేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. గాడాల గ్రామంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న టిడిపి శ్రేణులు

19న మంద కృష్ణ కాకినాడ రాక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ ఈనెల 19న కాకినాడకు రానున్నారని మాదిగ లాయర్ల ఫెడరేషన్ నేషనల్ అధికార ప్రతినిధి కొత్తపల్లి ప్రసాద్, ఎంఎల్‌ఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు కిల్లాడి దయానందరాజు, మాజీ పిపి యార్లగడ్డ అశోక్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వర్గీకరణ కోసం ఉద్యమించి మృతి చెందిన కొండేపూడి శ్యాంబాబు సంస్మరణ సభను కాకినాడలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభలో పాల్గొనేందుకు మంద కృష్ణ మాదిగ రానున్నారని తెలిపారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణంలోని గ్రామన్ బ్రిడ్జి సమీపంలో బైకును ఇసుక లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో బైక్‌పై వెళుతున్న మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గురువారం పట్టణంలోని జగనన్న లేఅవుట్‌లో నివాసం ఉంటున్న దోసనపూడి సుధ తన కుమారుడితో కలిసి బైక్‌పై కొవ్వూరుకు బయలుదేరింది. గామన్ బ్రిడ్జి సమీపానికి చేరే సరికి ఎదురుగా వస్తున్న ఇసుక లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న సుధ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె కుమారుడు గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు అతన్ని కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని సిఐ పి.విశ్వం సందర్శించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

60 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - కోరుకొండ

సారాను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేయడంతోపాటు, 60 లీటర్ల నాటు సారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం ముందస్తు సమాచారంతో మండలంలోని గాడాల శివారులో పోలీసులు మోటారు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సమయంలో రాజమహేంద్రవరం రూరల్‌కు చెందిన కోమటి గోవిందు ద్విచక్రవాహనంపై సారాను తరలిస్తుండగా అరెస్టు చేశారు. అతని నుంచి 60 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కూన నాగరాజు తెలిపారు. కోమటి గోవిందును కోర్టుకు తరలించగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో 18 నెలల జైలు

ప్రజాశక్తి - కాకినాడ

చెల్లని చెక్కు కేసులో నిందితుడు దూడల శ్రీనివాసరావుకు 18 నెలలు జైలు శిక్ష, బాధితులకు రూ.3.60 కోట్ల పరిహారం చెల్లించాలని కాకినాడ 6వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్.ఉషా లక్ష్మీకుమారి తీర్పు ఇచ్చినట్టు న్యాయవాది ప్రతాప్‌కుమార్ తెలిపారు. పరిహారం చెల్లించని పక్షంలో అదనంగా 4 నెలల 15 రోజులు జైలు శిక్ష అనుభవించాలని తీర్పు ఇచ్చారన్నారు. మరొక కేసులో అదే నిందితునికి 18 నెలలు జైలు శిక్షతో పాటు బాధితులకు రూ.1.40 కోట్ల పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చినట్టు తెలిపారు.

ఉపాధి కూలీకి పాము కాటు

ప్రజాశక్తి - ఐ.పోలవరం

పాము కాటుకు పాధి హామీ పనులు చేస్తున్న మహిళ గురైంది. గురువారం పాతఇంజరం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న పోటు పాటు [?] కాల్వ వద్ద ఉపాధి కూలీలు పని చేస్తున్న సమయంలో జగడం సరస్వతి అనే కూలీని గుర్తు తెలియని పాము కాటు వేసింది. ఆమె వెంటనే కేకలు వేయడంతో తోటి కూలీలు టి.కొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమెకు చికిత్స అందించిన అనంతరం ఇంటికి పంపించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని పలు వాహనలు తనిఖీలు చేసి మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు సిఐ శ్రీనివాస్ తెలిపారు.గురువారం స్థానిక ఉప్పాడ బస్‌స్టాండ్ వద్ద సిఐ ఆధ్వర్యంలో పోలీసులు వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో తాగి వాహనం నడుతున్న ముగ్గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి చాలానాలు విధించినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - కాజులూరు

పెనుమళ్ళలో బైక్‌పై వెళ్తున్న మహిళ మెడలో నుంచి ఇద్దరు యువకులు బంగారు గొలుసును చోరీ చేశారని గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్‌కుమార్ తెలిపారు. అంద్రంగికి చెందిన దంపతులు బండారు త్రిమూర్తులు, సూర్యకాంతం కాకినాడకు బైకుపై తెల్లవారుజామున వెళ్తుండగా పెనుమళ్ళ గ్రామ శివారులో ఇద్దరు యువకులు బైకుపై వచ్చి సూర్యకాంతం మెడలో ఉన్న 52 గ్రాముల పుస్తెలతాడు, నల్లపూసలు తెంపుకుని వెళ్లిపోయారురు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

రమణక్కపేట పంచాయతీ శివారులో గురువారం సారా బట్టీలపై దాడులు నిర్వహిం,ఇ 1000 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు కొత్తపల్లి ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. సారా తయారీకి ఉపయోగించిన బెల్లపు ఊట సామగ్రిని స్వాధీనం చేసుకొని సారా కాస్తున్న అనసూరి శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఉత్తమ ర్యాంకులు సాధించిన శ్రీమహతి

ప్రజాశక్తి - సీతానగరం

ఎపిఆర్‌జెసి ఫలితాల్లో శ్రీమహతి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని యాజమాన్యం ప్రతినిధి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజేతలకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థుళు ఎం.ఆదర్స్ 15వ ర్యాంకు, సి.రఘురామ్ 18వ ర్యాంకు, ఎస్.దహ్వా వరంసంతోష్ 19వ ర్యాంకు, సి.సింహాచల్ సాత్విక్‌వర్మ 20వ ర్యాంకు, డి.లక్ష్మీప్రసన్న 21వ ర్యాంకు, యు.రామచంద్ర 24వ ర్యాంకు, యు.మధుదుర్గా సతీష్ 30వ ర్యాంకు, కె.మహేశ్వరి 35వ ర్యాంకు, జి.వనజాక్షి 55వ ర్యాంకు, పి.ధనుష్ 87వ ర్యాంకు, కె.రిషిత 116వ ర్యాంకులు సాధించారని తెలిపారు. మొత్తం 100 మంది విద్యార్థులలో 10 మందికి పైగా విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఐఐటి అకాడమిక్ డైరెక్టర్ ఎ.రాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ, వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. అలాగే ఎపి పాలిటెక్నిక్ ఫలితాల్లో ఎం.ఆదర్స్ రాష్ట్ర స్థాయిలో 135వ ర్యాంకు, డి.లక్ష్మీప్రసన్న 141 ర్యాంకును సాధించారని శ్రీనివాస్ తెలిపారు 120 మార్కులకు 118 మార్కులు సాధించారని వివరించారు. యు.రామచంద్ర 363వ ర్యాంకు, సి.సింహాచల్ సాత్విక్‌వర్మ 528వ ర్యాంకు, పి.రఘురామ్ 862వ ర్యాంకు సాధించారని తెలిపారు. మొదటి 1000 ర్యాంకుల్లో 5 మంది, మొదటి 2000 ర్యాంకుల్లో 7 గురు, మొదటి 5000 ర్యాంకుల్లో 9 మంది మహతి విద్యార్థులు ఉన్నారని వివరించారు. విజేతలతోపాటు, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న సంస్థ ప్రతినిధులు



విద్యార్థినులను అభినందిస్తున్న సంస్థ ప్రతినిధులు

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆరోగ్యకర సమాజం కోసం కూటమి ప్రభుత్వం కృషి క్యాచేస్తోందని, విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురువారం తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో రూ. 1.25 లక్షల విలువ చేసే సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ నియోజకవర్గంలో ఇంత వరకు 85 మందికి రూ.1.47 కోట్ల సిఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందచేశామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమన్నారు. గత పాలకులు ఇటువంటి వారి విషయంలో నిర్లక్ష్యం వైఖరి చూపిందన్నారు. ఇంకా నగరంలో సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న వారు 82 మంది ఉన్నారని, అర్హత కలిగిన అందరికి రెండు నెలల్లోనే ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మజ్జి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎంఎల్ఎ శ్రీనివాస్

పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో పారిశుధ్య పనులను సక్రమంగా చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం తెల్లవారుజామున దేవీచౌక్ పరిసర ప్రాంతాలలో పారిశుధ్యపనులను ఆయన పరిశీలించారు. రాత్రి సమయాల్లో ప్రమాదాల నుంచి రక్షణ కోసం పారిశుధ్య కార్మికులు రేడియం స్టిక్కర్స్ ఉన్న అప్రాన్‌లు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రోడ్లపైన వ్యర్థాలు ఉండటానికి వీల్లేదని, చెత్తా చెదారంతో పాటు కాలువల్లో పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ముురుగునీరు నిల్వ ఉన్న చోట్ల దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ నూరుశాతం జరగాలన్నారు. అలాగే పారిశుధ్య కార్మికులకు కావలసిన పనిముట్లు అందజేయాలని సంబంధిత విభాగానికి చెందిన అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రతిఒక్కరికీ ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు కమిషనర్ తెలిపారు.



పారిశుధ్య కార్మికురాలితో మాట్లాడుతున్న కమిషనర్



ఇసుకను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

రోడ్లపై ఇసుక తొలగింపు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరం గ్రామంలో ఇసుకతో కప్పేసిన రోడ్లను పంచాయతీ సిబ్బంది శుభ్రపరిచారు. ఇసుకను ఎత్తివేశారు. ఇసుక లారీల రాకపోకలతో గ్రామంలో ప్రధాన రహదారులన్నీ ఇసుకతో నిండిపోయాయి. దీని వల్ల ప్రయాణికులు నానా పాట్లు పడుతున్నారు. దీనిపై 'సర్వం ఇసుక మయం' శీర్షికన గురువారం ప్రజాశక్తి దినపత్రికలో వార్త ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. పంచాయతీ సిబ్బందితో రహదారులపై పడిపోయిన ఇసుకను తొలగించారు. అయితే కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఇసుకను తొలగించారు. మిగలిన ప్రాంతాల్లోనూ ఇసుకను వెంటనే తొలగించి ప్రమాదాలను నివారించాలని, గ్రామంలో ఇసుక లారీల రాకపోకలను నిలిపేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సిబిఎస్ఇ ఫలితాల్లో రాజమహేంద్రి అద్భుత విజయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సిబిఎస్ఇ 10వ తరగతి ఫలితాల్లో సంపత్‌నగరంలోని రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ టికె.విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కృష్ణ సాయి కళ్యాణ మండపంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 500 మార్కులకు 485 మార్కులు సాధించిన తేతలి కృష్ణతేజశ్రీరెడ్డిని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నుంచి 46 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 100 శాతం ప్రథమ శ్రేణితో ఉత్తీర్ణత సాధించడంతో పాటుగా 90 శాతం పైన 9 మంది, 80 శాతం పైన 13 మంది, 70 శాతం పైన 17 మంది. 60 శాతం పైన ఏడుగురు ఉత్తీర్ణులయ్యారన్నారు. విద్యతో పాటు స్కేటింగ్, హార్స్ రైడిరగ్, రైఫిల్ షూటింగ్ వంటి అన్ని క్రీడాంశాల్లో కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఐఎఎస్, ఐపిఎస్ సాధించేందుకు ఆల్ రౌండర్‌గా ఎదగాలంటే రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్‌లోనే సాధ్యమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ టివిడి.చంద్రశేఖర్, పాఠశాల డైరెక్టర్లు టి.స్వరూప్‌రెడ్డి, సత్య సౌందర్య విద్యార్థుల విజయాన్ని ప్రశంసిస్తూ ఉపాధ్యాయులను, విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు.

శరవేగంగా రహదారుల విస్తరణ పనులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



గోదావరి పుష్కరాల నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య తీవ్రం అయ్యే అవకాశాలు ఉన్నందున నగరంలో 24 ప్రధాన రహదారులను విస్తరించనున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్‌గార్గ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫేజ్-1లో ఇప్పటికే ఈస్ట్ రైల్వే స్టేషన్ రోడ్డు, మోరంపూడి రోడ్డు, కోరుకొండ రోడ్డు, గుండువారి వీధి, గంటాలమ్మ గుడి వీధి రోడ్డు విస్తరణ పనులను చేపట్టినట్లు వెల్లడించారు. దాదాపు 50 శాతానికి పైగా పనులు పూర్తికాగా.. ఈ 5 రహదారులకు సంబంధించి టిడీఆర్ బాండ్ల జారీ ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామన్నారు. అలాగే ఫేజ్-2లో మరో 10 రహదారులను అభివృద్ధి పరిచేందుకు నిర్ణయించినట్లు కమిషనర్ తెలిపారు. కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం కోటిలింగాల ఘాట్ రోడ్డు, జెండాపంజా రోడ్డు, కాతేరు రోడ్డు, స్టేడియం రోడ్డు, ఓల్డ్ బైపాస్ రోడ్డు, సీతంపేట రోడ్డు, టింబర్ యార్డు మెయిన్ రోడ్డు, మూలగొయ్య జంక్షన్, ఉండవల్లి వారి వీధి, శేషయ్య మెట్ట జంక్షన్ రోడ్డును విస్తరించడం జరుగుతుందన్నారు. ప్రయివేట్ భవన యజమానులు స్వచ్చందంగా రోడ్డు విస్తరణకు ముందుకు వచ్చి అంగీకార పత్రాలను నగరపాలక సంస్థకు అందజేశారన్నారు. విస్తరణలో వారి ఆస్తి అర్హతను బట్టి భవన యజమానులకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఫేజ్ -1, 2 కలిపి 15 రహదారుల అభివృద్ధికి నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో 15 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కమిటీలోనూ ఒక అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ సర్వేయర్, టిపిబిఒ, విఆర్ఒ, సచివాలయ కార్యదర్శులు ఉంటారన్నారు. రానున్న 2027 పుష్కరాల నేపథ్యంలో ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా సకాలంలో పనులు పూర్తిచేయడం జరుగుతుందన్నారు. రోడ్ల విస్తరణ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత వాహనాల రద్దీ కారణంగా ఎదురవుతున్న సమస్యలన్నీ తొలగిపోతాయన్నారు. కనుక నగర అభివృద్ధి కొరకు చేపడుతున్న పనులకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

In the Court of the Principal District Judge, East Godavari at Rajamahendravaram

NOTICE INVITING TENDERS

The Principal District Judge, East Godavari at Rajamahendravaram call for tenders for **43 House Keeping Employees and 2 Supervisors** (Number may increase) to work in the various courts in the District of East Godavari for cleaning of court premises.

Hence interested firms having adequate experience in the relevant field are required to submit their sealed tenders for the under signed.

Last Date for Submission of Tenders is 28-05-2025

For more details: https://eastgodavari.dcourts.gov.in/notice-category/tenders/

Sd/- **SUNITHA GANDHAM**, Principal District Judge


Tender should reach to
The Principal District Judge, East Godavari, Beside Fire Office, Near Gokavaram Bus Stand, Rajamahendravaram.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

మహిళలను పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్‌డిఎ, మెప్మా, బ్యాంకర్లతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త రావాలనేది సిఎం చంద్రబాబు సంకల్పమని అన్నారు. మే నెలాఖరు నాటికి రెండు వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ లక్ష్యం సాధనకై బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే ఆయా శాఖల ఆధ్వర్యంలో యూనిట్స్ స్థాపన కోసం మండల పరిధిలో లక్ష్యాల్ని నిర్దేశించి నట్లు తెలిపారు. వ్యవసాయం రంగంలో జీవనోపాధికి సంబంధించి వ్యవసాయ పరికరాల కొనుగోలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ప్రోత్సాహం, ప్రాసెసింగ్, బ్రాండింగ్, నిల్వ, మార్కెటింగ్, విలువ ఆధారిత జోడింపులను విస్తృత పరచాలన్నారు. ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి, డ్రోన్‌ల ప్రోత్సాహం, మిల్లెట్ ఆధారిత వ్యవస్థాపకత విస్తీర్ణాన్ని పెంచడంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం డివి .ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ ఎంవివిఎస్.మూర్తి, సిడ్బి నోడల్ అధికారి టి.శ్రీనివాస రావు, మెప్మా ఎఒ కె. శైలజ, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన



కీ॥శే॥ బళ్ల చంద్రన్న (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, కిత్తనచెరువు గ్రామం, డో.నెం. 5-5 కాపురస్తులు బళ్ల చంద్రన్న (లేటు), S/o. వెంకన్న (లేటు) గారి కుమారుడు బళ్ల శ్రీనివాసరావు ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా తండ్రి బళ్ల చంద్రన్న కిత్తనచెరువు గ్రామంలో మా ఇంటి వద్ద 03-02-2000 సం॥రంలో మరణించారు. వీరి మరణం కిత్తనచెరువు గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: బళ్ల శ్రీనివాసరావు
S/o. బళ్ల చంద్రన్న (లేటు), డో.నెం. 5-5, కిత్తనచెరువు గ్రామం, ఉప్పలగుప్తం మండలం, సెల్: 7893225610

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పిఐ)జాతీయ కార్యదర్శి డిబి.లోక్ విమర్శించారు. మండల ంలోని తీర గ్రామాలలో గురువారం ఆర్‌పిఐ కార్యకర్తలతో లోక్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలు అలాగే గ్రామాల్లో విద్యుత్ లో వోల్టేజ్ వల్ల కలుగుతున్న ఇబ్బందుల గురించి మాట్లాడారు. అనంతరం లోక్ విలేకరులతో మాట్లాడారు.ప్రజలు ఎదుర్కొం టున్న తాగునీటి సమస్య పరిష్కరిం చడంలోనూ గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య లను పరిష్కరించడం లోనూ పాలకులు విఫలమ య్యారని ఆరోపించారు. ఇది పేదల వ్యతిరేక ప్రభుత్వం అని విమర్శించారు. తీ ర గ్రామాల్లోనూ తాగునీరు, విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించా లన్నారు. ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని అందించి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అలాగే ఉపాధి కూలీల కనీస వేతనాలు పెంచాలన్నారు. సమావేశంలో ఆర్‌పిఐ నాయకులు దోనిపాటి అశోక్ చక్రవర్తి, కొంకి వెంకట బాబ్జి, దోనిపాటి గౌతమ్ కుమార్, పండు రాజేష్, దోనిపాటి కొండ, వెంకటేష్, రాంబాబు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, సూరాపురం గ్రామం, డి.నెం.1-166, కాపురస్తులు, **దద్దనాల రాజు తండ్రి: సంజీవ రావు** అను నాయొక్క **పాస్‌పోర్టు నెం.ఎమ్6979754** ది.10.05.2025న సూరాపురం గ్రామం నుండి నిడదవోలు వచ్చుచుండగా దారి మార్గంలో నా యొక్క పాస్ పోర్టు పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

దద్దనాల రాజు తండ్రి: సంజీవ రావు
ఫోన్: 7794835250

ప్రకటన

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో

H.M.O.P. No. 139/2024

Between:
బొక్కా నాగరాజు -పిటీషనరు

Vs

బొక్కా గంగాలక్ష్మి, W/o. నాగరాజు, D/o. గుత్తుల సూర్యనారాయణ, వయస్సు 31 సం॥లు, డో.నెం. 11-15-230/11, డాక్టర్స్ కాలనీ, సరూర్ నగర్, రాచకొండ, హైదరాబాద్ -రెస్పాండెంటు

యిందుమూలంగా తెలియజేయునది ఏమనగా, పై నెంబరు కేసులో పిటీషనరు, రెస్పాండెంటుపై H.M.O.P. 139/2024 నందు రెస్పాండెంటుకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినను తీసుకొని యుండలేదు. కావున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఈ ప్రకటన ద్వారా సదరు రెస్పాండెంటు పై కోర్టు వారి ఎదుట **ది.వి. 09-07-2025 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥ల** లగాయితు వ్యక్తిగతంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తన ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును అని యిందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

కుడుపూడి శ్రీనివాస్
అమలాపురం అడ్వకేట్, అమలాపురం
ది.20-5-2025 సెల్: 9493139229

నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

పత్రికా ప్రకటన

Roc. No.3987/2022-G1 **Dt.15-05-2025**

AP బిల్డింగ్ రూల్స్-2017 (సవరించబడిన) నియమం 167 మరియు 168 కింద అందించబడిన అధికారం ప్రకారం రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌తో సహా పట్టణ స్థానిక సంస్థలు రోడ్డు విస్తరణ వంటి ప్రజా ప్రయోజనాల కోసం ఏదైనా ప్రైవేట్ భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రత్యామ్నాయంగా అభివృద్ధి హక్కుల బదిలీని (TDR) ఉపయోగించుకుంటున్నాయి.

దిగువ జాబితా చేయబడిన TDR లు వివిధ రహదారుల కోసం / కొత్త రహదారి కోసం / రహదారి విస్తరణ కోసం / పబ్లిక్ పర్పస్ కోసం TDR బాండ్లను జారీ చేయాలని ప్రతిపాదించబడింది.

Sl. No.	Name of the Land Owner (SRI / SMT)	D.No/ T.S. No / R.S. No.	Name of the Village	Door No.	Extent of the site Affected / Required (In Sq.Mts)	Status of the land (Vacant / Building)
Road Widening of Morampudi Road from Shelton Hotel Junction to Tilak Road Junction to a width of 80'-0"						
1	M.Parasuram, S/o.Apparao	273/1	Rajahmundry	77-8-5	71.50	Shed
2	Cherukuri Apparao, S/o. Satyam	275/2	Rajahmundry	Near D.No. 78-03-08/1	38.09	Vacant
3	P.V.Raghavarao, S/o. Rattaiah	269	Rajahmundry	87-1-21/1	18.23	Shed
4	P.V.Raghavarao, S/o. Rattaiah	269	Rajahmundry	87-1-21/3	41.54	Vacant
5	P.Aditya, S/o. P.V.P.S.S.S.Kumar	312/1A	Rajahmundry	87-1-1/1A	92.55	Vacant
6	Karri Suryakantham, W/o. Krishna Reddy	273/1	Rajahmundry	77-8-1	19.68	Shed
Road Widening of Gadalamma Puntha Road from NH-216A to Tulip Apartment to a width of 80'-0"						
7	Sri Gorla Ramanaiah, S/o. G.Penchalaiah (South Side) R.D.P. No. 9	369/2B	Rajahmundry	Nil	59.34	Vacant
8	Sri Abhinav Jain, S/o. Anand Kumar Jain (South Side) R.D.P. No. 22	369/2B, 370/1	Rajahmundry	Nil	119.66	Vacant
9	Sri Chintalapati V.S.S.Raghurama Raju, S/o. Ch.Sanyasi Raju (South side) R.D.P. No. 23	365, 366, 367	Rajahmundry	Nil	70.23	Vacant
10	Sri Chintalapati V.S.S.Raghurama Raju, S/o. Ch.Sanyasi Raju (South Side) R.D.P. No. 24	365, 366, 367	Rajahmundry	Nil	76.55	Vacant
11	Sri Chintalapati Girija, W/o. Sanyasi Raju (South Side) R.D.P. No. 25	365, 366, 367	Rajahmundry	Nil	72.46	Vacant
12	Sri Duggirala Jyotsna, D/o. Venkata Satyanarayana (North Side) R.D.P. No. 46	426/2B10, 423	Rajahmundry	Nil	39.14	Vacant
Road Widening of Baba Nagar 3rd Street from Baba Nagar Junction to Narayanapuram Putta Layout Road to a width of 40'-0"						
13	Sri Kovvuri Ramireddy, S/o. Appareddy (late)	226/2 & Plot No.29/B	Rajahmundry	Beside 73-21-9/1A	185.80	Vacant
Road widening of East Railway Station Road from G.V.Nagar Junction to East Railway Station Parking Stand (Phase-III) to a width of 80'-0"						
14	Sri Boppana Apparao, S/o. B.Satyam (West Side)	1099/1B P	Hukumpeta	Nil	201.18	Vacant
15	Sri Boppana Apparao, S/o. B.Satyam (East Side)	1099/1B P	Hukumpeta	Nil	192.67	Vacant
16	Sri Boppana Krishna Murthy, S/o. B.Satyam (West Side)	1099/1B P	Hukumpeta	Nil	185.29	Vacant
17	Sri Boppana Krishna Murthy, S/o. B.Satyam (East Side)	1099/1B P	Hukumpeta	Nil	185.16	Vacant
18	Sri Boppana Brahmaji Rao, S/o. late B.Satyam (West Side)	1099/1B P	Hukumpeta	Nil	177.98	Vacant
19	Sri Boppana Brahmaji Rao, S/o. late B.Satyam (East Side)	1099/1B P	Hukumpeta	Nil	177.98	Vacant
20	Sri Boppana Ratnaji Rao, S/o. Satyam (West Side)	1099/1B P	Hukumpeta	Nil	195.31	Vacant
21	Sri Boppana Ratnaji Rao, S/o. Satyam (East Side)	1099/1B P	Hukumpeta	Nil	188.95	Vacant
22	Sri Boppana Satya Vara Prasad, S/o. Krishna Murthy (East Side)	1099/1B P	Hukumpeta	Nil	73.19	Vacant
23	Sri Polisetty Laxmi, W/o. Polisetty Kondaiah (East Side)	459/P	Hukumpeta	Nil	28.86	Vacant

అందువలన పై పేర్కొన్న 23 టిడిఆర్ బాండ్ల జారీ చేయు విషయమై రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయము నుండి ఈ ప్రకటన జారీ చేయబడిన తేదీ నుండి 07 రోజులలోపు తమ అభ్యంతరాలు / సూచనలు ఏమైనా ఉంటే లిఖితపూర్వకంగా సమర్పించాలని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది మరియు పైన పేర్కొన్న టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయబడుతుంది.

సం/- **కమిషనరు,** నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

దస్తావేజు పేజీలు పోయినవి

నా క్లయింటు అయిన **నావేటి రామచంద్రరావు,** S/o. అచ్చన్న, డో.నెం. 4-9-04/బి, దేవి గుడి సెంటర్, దోసకాయలపల్లి, కోరుకొండ, తూ॥గో॥జిల్లా వారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారము, నా క్లయింటు యొక్క **ఒరిజినల్ దస్తావేజు నెం. 599/2000, Dt. 17-4-2000, SRO, కోరుకొండ** నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజు యొక్క 1వ పేజి, 7వ పేజీలు **ది. 25-4-2025వ తేదీన** కోరుకొండ సెంటర్ నందు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము మరియు పైన తెలిపిన దస్తావేజులుపై ఎవరికైన ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల 3 రోజులలో తెలియపర్చవల సిందిగా కోరుచున్నాము.

టి.వి.వి.రమేష్‌బాబు
అడ్వకేట్, రాజబాబు హాస్పటల్ వీధి దానవాయిపేట, రాజమండ్రి
సెల్: 9652458888

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

M.C. No. 93/2023

Between:
Medisetti Nooka Ratnam, W/o. Srinivasa Rao, Hindu, aged 45 years, House wife, D.No. 14-237, Dowlaiswaram (V), Rajamahendravaram Rural Mandal. ***...Petitioner***

AND

Medisetti Srinivasa Rao, S/o. late Musallayya, Hindu, aged 49 years, Business, D.No. 1-173, Batlapalika (V), Pamarru Mandal, Ramachandrapuram Division, E.G.Dist., ***...Respondent***

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 04-6-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎం.వి.నాగలింగేశ్వరరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
15-5-2025 సెల్:9849035523

ప్రకటన

నా క్లయింట్స్ అయిన తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామం, పూల మొక్కల వారి స్ట్రీట్, డోర్ నెం.2-90, కాపురస్తులు గొలకోటి మునియ్య గారి భార్య గొలకోటి నాగమణి (వయస్సు: 70) (ఆధార్ నెం.3423 4216 9190) వీరి సంతానం గొలకోటి వీర భద్రరావు (వయస్సు: 58) (ఆధార్ నెం.8124 5184 9925), గొలకోటి శ్రీనివాసరావు (వయస్సు: 54) (ఆధార్ నెం.2940 0481 4006), సుంకర సూర్యకుమారి (వయస్సు:55) (ఆధార్ నెం.5201 8339 9400) వార్లు తాలూకు కొవ్వాడ గ్రామంలో గల చ॥గ॥477లు స్థలం అందుల డోర్ నెం.2-90రు గల బంగాళా పెంకుటి ఇంటికి సంబంధించిన దస్తావేజు నెం.8008/1997రు గల (ఎస్.ఆర్.ఒ.కాకినాడ) ఒరిజినల్ క్రయ దస్తావేజు వారి ఇంటికి సమీపంలో జిరాక్స్ తీయించుటకు వెళ్ళు సమయంలో మిస్‌ప్లేస్ అయినది. ఎంత వెదికిననూ దొరకలేదు. కనుక సదరు దస్తావేజు ఎవరికైననూ దొరికిన యెడల పైన తెలిపిన అడ్రస్‌లో గాని లేదా ఈ క్రింది తెలిపిన ఫోన్ నెంబర్‌కి గాని కాల్ చేసి అందజేయవలసినదిగా కోరి ప్రార్థించుచున్నాము. సదరు దస్తావేజు మేము ఎక్కడా డిపాజిట్ చేసి యుండలేదు. ఇందు విషయమే ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేది లగాయితు 7 రోజుల లోగా నాకు గాని, నా క్లయింట్స్‌కు గాని తెలియ పరచవలెను. ఆ తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు అయిననూ నాక్లయింట్స్‌ను బైండోవర్ చేయగలవు

N.V. హయగ్రీవరావు, అడ్వకేట్
కాకినాడ
తేది:15-05-2025 సెల్: 98495 99091